ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత

ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

తుర్కయాంజాల్, మార్చి 25 : ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. సోమవారం తుర్కయాంజాల్ మున్సిపాలిటీ పరిధి కమ్మగూడ కల్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయ పంచమ వార్షిక బ్రహ్మోత్సవాల్లో ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి పాల్గొని పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు కొత్తకుర్మ మంగమ్మ, కాకుమాను సునీల్, కాంగ్రెస్ నాయకులు తాటిచెట్టు అశోక్‌గౌడ్, కొత్తకుర్మ శివకుమార్, గోపాల్‌రెడ్డి, కొత్తకుర్మకుమార్ పాల్గొన్నారు.

డిగ్రీ ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణ

వాల్‌పోస్టర్‌ను విడుదల చేస్తున్న ప్రాంతీయ సమన్వయ అధికారి విద్యులత, ప్రిన్సిపాల్ సుజాత

షాద్‌నగర్‌రూరల్, మార్చి 25 : షాద్‌నగర్ పరిధిలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాలలో ప్రవేశానికి దరఖాస్తులను స్వీకరించనున్నట్లు ప్రాంతీయ సమన్వయ అధికారి విద్యులత తెలిపారు. బీకాం కంప్యూటర్స్, బీఎస్సీలో అన్ని రకాల గ్రూపులకు ఇంటర్ పాస్ అయిన విద్యార్థులు, 2024 ఎంట్రన్స్ వారు అర్హులుగా తెలిపారు. దరఖాస్తుల చివరి తేదీ ఏప్రిల్ 12 వరకు అవకాశముందని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని అర్హులైన విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ సుజాత తెలిపారు.

నేడు సర్వసభ్య సమావేశం

యాచారం, మార్చి25 : సహకార సంఘం సర్వసభ్య సమావేశాన్ని మంగళవారం మండల సహకార సంఘం కార్యాలయంలో పీఏసీఎస్ చైర్మన్ రాజేందర్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించనున్నట్లు సీఈవో నాగరాజు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సంఘం సర్వసభ్య సమావేశానికి డైరెక్టర్లు, రైతులు సకాలంలో హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు.

వైభవంగా బ్రహ్మోత్సవాలు

ప్రత్యేక అలంకరణలో వేంకటేశ్వరస్వామి

కడ్తాల్, మార్చి 25: తలకొండపల్లి మండల పరిధిలోని దేవుని పడకల్ గ్రామంలో కొలువుదీరిన శ్రీదేవి, భూదేవి సమేత వేంకటేశ్వరస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. సోమవారం ఆలయంలో అర్చకుల ఆధ్వర్యంలో హోమం, బలిహరణం, సింహవాహన సేవ తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, భక్తులు స్వామివారిని దర్శించుకొని పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ వంశపారంపర్య ధర్మకర్త రాజ్‌కుమార్, శ్రీవారి ఆరాధకులు నడాదూర్ రామాచార్యులు, పరవస్తు గోపాలాచార్యులు పాల్గొన్నారు.

బెల్టు షాపులపై దాడి

20.9 లీటర్ల మద్యం స్వాధీనం

చేవెళ్ల రూరల్, మార్చి 25 : గ్రామాల్లో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న బెల్టు షాపులపై రాజేంద్రనగర్ ఎస్‌వోటీ, చేవెళ్ల పోలీసులు దాడులు నిర్వహిస్తున్నారు. సోమవారం చేవెళ్ల మండల పరిధిలోని ఈర్లపల్లి గ్రామంలో మల్లేషం కిరాణా షాపు నుంచి అక్రమంగా విక్రయిస్తున్న 9.27 లీటర్ల మద్యం, కందవాడ గ్రామంలోని జై శ్రీరామ్ కిరాణం షాపు నుంచి 6.3 లీటర్లు, శివ పార్వతి కిరాణ షాపునుంచి 5.33 లీటర్లు మద్యాన్ని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ ప్రదీప్ కుమార్ తెలిపారు.

చిరువ్యాపారులకు గొడుగుల అందజేత

షాద్‌నగర్‌టౌన్, మార్చి 25: షాద్‌నగర్ అభయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చిరువ్యాపారులకు సోమవారం గొడుగులు అందజేసినట్లు ఫౌండేషన్ టీమ్ సభ్యులు తెలిపారు. వేసవికాలం దృష్ట్యా రోడ్డుపై చిరువ్యాపారం చేస్తూ జీవనం సాగించే వారికి రక్షణ కల్పించాలనే ఉద్దేశంతో గొడుగులను పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. ఇందుకు సహకరించిన హెల్పింగ్ హాండ్స్ టీమ్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఫౌండేషన్ టీమ్ సభ్యులు వెంకట్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, దత్తాత్రేయ, సత్యం, చంద్రశేఖర్‌రెడ్డి, ముస్తాఫా పాల్గొన్నారు.

షాద్‌నగర్‌లో ఆకాశమే హద్దుగా హోలీ ఆడుతున్న మహిళలు, యువతుల ఉత్సాహం

రంగారెడ్డి జిల్లాలోని ఆయా మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో సోమవారం హోలీ సంబురాలు అంబరన్నంటాయి. చిన్నపిల్లల నుంచి పెద్దల వరకు ప్రతి ఒక్కరూ ఈ వేడుకల్లో పాల్గొని సరదాగా గడిపారు. రంగులు చల్లుకుంటూ పండుగ శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. అక్కడక్కడా యువకులు డీజేలు, బ్యాండ్‌లను ఏర్పాటు చేసి డ్యాన్స్‌లు చేశారు. పలుచోట్ల ఆదివారం రాత్రి గ్రామాల్లో కామదహనం చేశారు.

- న్యూస్‌టుడే, నమస్తే తెలంగాణ, మార్చి 25

శంషాబాద్‌లో..

హ్యాపీ.. హ్యాపీగా..

ఘనంగా గ్రామాల్లో హోలీ సంబురాలు
పాల్గొన్న చిన్నారులు, యువతీయువకులు
రంగులు చల్లుకొని పండుగ శుభాకాంక్షలు తెలుపుకొన్న జనం
పలుచోట్ల యువకుల నృత్యాలు, కేరింతలు
సందడిగా మారిన పట్టణాలు, పల్లెలు

ఇబ్రహీంపట్నంలో జరిగిన సంబురాల్లో పాల్గొని రంగులు చల్లుకుంటున్న చిన్నారులు

నందిగామ మండలంలోని జంగోనిగూడలో..

పెద్దఅంబర్‌పేటలో..

చేవెళ్ల మండలంలోని ఊరెళ్ల గ్రామంలో కామదహనం చేస్తున్నగ్రామస్తులు

షాబాద్ మండలం సంకేపల్లిగూడెంలో..

మొయినాబాద్‌లోని రెడ్డిపల్లిలో..

ఆమనగల్లు సాయినగర్‌కాలనీలో ..

చేవెళ్ల మండలంలోని దేవునిఎర్రవల్లి గ్రామంలో..

యాచారం మండలంలో హోలీ ఆడుతున్న చిన్నారులు

ఆమనగల్లులోని శ్రీకార యోగా కేంద్రంలో హోలీ సంబురాలు

ఆమనగల్లులో.. సెల్ఫీ దిగుతున్న యువతులు

కడ్తాల్ మండలం గోవిందాయిపల్లిలో యువకుల కేరింతలు

మంచాల మండలం జాపాలలో..

అబ్దుల్లాపూర్‌మెట్ మండలం బండరావిరాలలో..

మొయినాబాద్‌లోని సురంగల్‌లో..



ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

మంచాల, మార్చి 25: మంచాల మండలం జాపాల జిల్లా పరిషత్ పాఠశాలలో 2007-2008 సంవత్సరానికి సంబంధించిన 10వ తరగతి పూర్వ విద్యార్థుల సమ్మేళనం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్‌చేసి సందడి చేశారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు సత్యం, లింగం, శేఖర్, మహేశ్వరి, స్వప్న, లింగంగౌడ్, జయకాంత్ పాల్గొన్నారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం

అబ్దుల్లాపూర్‌మెట్, మార్చి 25 : క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతగానో దోహదపడుతాయని బీఆర్ఎస్ నాయకుడు విజయ్‌కుమార్ అన్నారు. మండలంలోని బండరావిరాల గ్రామంలో బీపీఎల్-7 పేరుతో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్‌లో కందికంటి విజయ్‌కుమార్(కేవికే) జట్టు ట్రోఫీని కైవసం చేసుకున్నది. రెండవ స్థానంలో కొత్త కిషన్‌గౌడ్(కేకేజి) జట్టు నిలిచింది. విజేతలుగా నిలిచిన కేవికే జట్టు సభ్యులు సోమవారం విజయోత్సవ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మొదటి స్థానంలో నిలిచిన జట్టు దాత కందికంటి విజయ్‌కుమార్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహించే క్రీడలు యువతలో స్నేహ భావాన్ని పెంపొందిస్తాయన్నారు. ఇలాంటి క్రీడా పోటీలను మరిన్ని నిర్వహించాలన్నారు. అందుకు తనవంతు సహకారం తప్పకుండా ఉంటుందన్నారు. రూ. 25వేల నగదు బహుమతిని బండరావిరాల ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి ఇవ్వాలని టీం సభ్యులు నిర్ణయించడం హర్షనీయమన్నారు. మొదటి బహుమతి సాధించిన జట్టు సభ్యులను శాలువాలతో సన్మానించి మ్యాన్‌ఆఫ్‌ది మ్యాచ్ కైవసం చేసుకున్న కొత్త బాలనర్సింహగౌడ్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ దంతూరి అనితామహేందర్ గౌడ్, విజేత జట్టు సభ్యులు కందికంటి మధు, కొత్త రవీందర్‌గౌడ్, కవాడి సురేందర్‌రెడ్డి, చిలుక మారి సతీశ్, కందికంటి ప్రవీణ్, వంగూరి రమేశ్, కోదాసు మహేందర్, మహ్మద్ రహీం, కాట మోని రమేశ్, వికాస్‌రెడ్డి, శివరాజ్, పరమేశ్, సురేశ్, విష్ణు, సిద్దు, రాజేశ్, కార్తిక్, లక్ష్మణ్ ఉన్నారు.

క్రీడాకారులను సన్మానించిన బీఆర్ఎస్ నాయకుడు విజయ్‌కుమార్